ప్రజాశక్తి

మంగళవారం 20 ఆగస్టు 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ముమ్మరంగా ఖరీఫ్



- పొగాకు, సోయాబిన్ వైపు రైతుల చూపు
- డెల్టాలో చివరి దశకు చేరిన వరి సాగు
- పల్నాడులో పత్తి, మిర్చికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో ఖరీఫ్ పంటల సాగు ముమ్మరంగా జరుగుతోంది. వర్షాలు కొంత మేరకు ఆశాజనకంగా ఉండటంతో పాటు కాల్వలకు నీరు వస్తుండటంతో ఈ ఏడాది రైతులకు ప్రాథమిక స్థాయిలో ఇబ్బందులు తప్పాయి. అయితే సకాలంలో కాల్వలకు మరమ్మతులు చేయకపోవడం వల్ల చివరి భూములకు నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. పల్నాడు జిల్లాలో 30 శాతం, గుంటూరు జిల్లాలో 70 శాతం విస్తీర్ణంలోనే ఇప్పటి వరకు పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో మొత్తంగా 7లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలను సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 2.50 లక్షల ఎకరాల్లోనే పంటల సాగు జరిగింది. గుంటూరు జిల్లాలో మొత్తం 3.24 లక్షల ఎకరాలకు గాను ఇప్పటి వరకు 2.20 లక్షల ఎకరాల్లో పంటలు వేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

ఈ ఏడాది రైతులకు పెట్టుబడి సాయం అందకపోవడం, బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వకపోవడం తదితర కారణాల వల్ల కొంతమేరకు మందగమనం ఉన్నా వ్యాపారుల నుంచి అప్పులు తెచ్చి కూడా సాగుకు సన్నద్ధం అవుతున్నారు.అంతేగాక ఈ ఏడాది కౌలు ధరలు పెరగడం కూడా కౌలు రైతులను కలవరపరుస్తోంది. వరి, పత్తి, మిర్చి కన్నా ఈ ఏడాది ఇతర పంటల వైపు రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. పొగాకు, సోయాబిన్, అపరాల సాగు చేయడమే మేలనే భావనలో ఉన్నారు. మిర్చి సాగు వల్ల గతేడాది ఎదురైన ఇబ్బందులను 2లో




మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు

- విద్యార్థులను ఉపాధ్యాయులు సొంత పిల్లల్లా చూసుకోవాలి
- అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యను పునరుద్ధరిస్తాం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్, సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ సౌకర్యాలూ లేని రోజుల్లోనే కష్టపడి చదివి అంబేద్కర్ జగ్జీవన్‌రామ్ మహనీయులయ్యారని తెలిపారు. ప్రతి హాస్టల్లో వారి ఫొటోలు ఉండాలని చెప్పారు. వారి స్ఫూర్తిని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా 2లో


మృతులు ఇందు, అమూల్య, నాగతేజరెడ్డి (ఫైల్ ఫొటోలు)




ఆంజనేయులు, పద్మావతి మృతదేహాలు

పల్నాడు జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు ఐదుగురు దుర్మరణం

వార్త మెయిన్‌లో

చదవలేని పుస్తకం, రాయలేని కవితే ఫొటో

ఎఎన్‌యులో ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఫొటోగ్రఫీ అనేది ఒక శాస్త్రమని, దానిని గుర్తించి నేడు ప్రత్యేక కోర్సుగా తీసుకురావడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలోని డిప్లమా ఇన్ ఫొటోగ్రఫీ కోర్సు ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా 2లో

ఎగ్జిబిషన్‌లో ఫొటోలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, వీసీ గంగాధరరావు తదితరులు



24న ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రతినెలా 4వ శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. ఈనెల 24న తొలి గ్రీవెన్స్ ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా ఇదే అంశమై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. నెలలో ఒక రోజు అన్ని శాఖల అధికారులతో నిర్వహించే సమీక్షకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల కోసం కోసం నిర్వహించే గ్రీవెన్స్‌లో భాగంగా అర్జిదార్ల సౌలభ్యం కోసం, వారికి అర్జీలు రాయడం కోసం కలెక్టరేట్ సిబ్బందితో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. దరఖాస్తులకు నిర్దేశించిన సమయంలోనే నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను, అందుకు గల కారణాలను దరఖాస్తుదార్లకు రాతపూర్వకంగా తెలపాలని సూచించారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ తదితరులు

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 62 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రీవెన్స్‌కు వచ్చే అర్జీలను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని, జిల్లా అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం ప్రజల నుండి 62 వినతులు స్వీకరించారు. నరసరావుపేట మండలం పెదతురకపాలెంలో గిరిజన బాలికల పాఠశాలలో ఉపాధ్యాయుల్లేక విద్యార్థులు టీసీలు తీసుకొని ఇళ్లకు వెళ్లే పరిస్థితి నెలకొందని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కనీసం మహిళా విద్య వాలంటీర్లను నియమించాలని, పురుషుల ఉపాధ్యాయులను తీసివేసి, మహిళా ఉపాధ్యాయినులను, హెచ్‌ఎంను నియమించాలని కోరారు. చిలకలూరిపేట సమీపం పురుషోత్తమపట్నంలోని గిరిజన బాలుర పాఠశాలకు మండలంలోని కమ్మవారిపాలెంలో ఐదెకరాల స్థలం గత ప్రభుత్వం కేటాయించిందని, సత్వరమే పాఠశాల భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు.



ఓటర్ల జాబితా సవరణకు సహకరించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం నుండి ఓటర్ల జాబితా సవరణకు ఇంటింటి పరిశీలన చేపట్టునున్నందున బిఎల్వోలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్‌డిఒ వి.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం తన కార్యాలయంలో ఆర్‌డిఒ సమావేశమయ్యారు. తహశీల్దార్ కెఎస్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, టిడిపి నాయకులు ఎ.సాంబయ్య, బిజెపి నాయకులు కె.శంకరరావు, సిపిఎం నాయకులు పి.మహేష్ పాల్గొన్నారు.

రేపు బీఎస్సీ (హాన్స్) అగ్రికల్చర్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయలో ఎన్‌ఆర్ఐ కోటా కింద బీఎస్సీ (హాన్స్) అగ్రికల్చర్ మాన్యువల్ కౌన్సెలింగ్ ఈనెల బుధవారం ఉదయం 9 గంటలకు కృష్ణ ఆడిటోరియం, ఆర్.ఎ.ఆర్.ఎస్, లాం ఫాంలో జరుగుతుందని రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. ఎంపిసి, బి.టెక్ (అగ్రికల్చరల్ ఇంజినీరింగ్), బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సులకు రైతు కోటా కింద అదే రోజూ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు angrau.ac.in సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు కెఎల్ యు లో మహిళా సాధికార సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి వారికి పలు రకాల ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడానికి కెల్ డీమ్డ్ యూనివర్శిటీలో మహిళా సాధికార సదస్సు మంగళవారం నిర్వహిస్తున్నట్లు కెఎల్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజెస్ బిజినెస్ ఇంక్యుబేటర్ ఐషిఎఫ్ సి డైరెక్టర్ డాక్టర్ కె.రాఘవరావు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు.

నేటి నుండి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



గ్రామీణ ప్రాంతాలలో పశు వైద్యులకు మెరుగైన సేవలు అందించాలని పశుసంపదల పెంచడంతోపాటు పాల ఉత్పత్తి పెరిగేలా పశు పోషకులకు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. మంగళశారం నుండి వచ్చే నెల 18 వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగే పశువులకు నిరోధక టీకాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను పల్నాడు జిల్లా కేంద్రమైన కలెక్టరేట్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేయడం లక్ష్యం మేరకు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె. కాంతారావు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి, బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సకాలంలో పశువులకు వేస్తామన్నారు. 6 నెలల వయస్సు దాటిన పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, 4-8 నెలల వయస్సు ఉన్న పెయ్యదూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఉచితంగా రైతు ఇంటి వద్దనే వేస్తారని చెప్పారు. 4.36 లక్షల గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, 38.50 వేల బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయక పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఎయిడ్స్ నివారణపై అవగాహనకు రెడ్‌రన్

ప్రజాశక్తి - వినుకొండ : జిల్లా స్థాయి రెడ్ రన్ (మారథాన్) కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా దిషా క్లస్టర్ (డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజి ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్) అధ్వర్యంలో జిల్లాలోని వినుకొండ పట్టణంలో శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నుంచి చాట్రగడ్డపాడు వెళ్లే మార్గంలో 5 కిలోమీటర్ల పరుగు పందెం సోమవారం నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి రెడ్‌రన్ (మారథాన్) కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ కళాశాల డిగ్రీ విద్యార్థులకు పాల్గొన్నారు. జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ మరియు టీబీ నియంత్రణాధికారి అయినా డాక్టర్ మురళికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ జానీబాష, ప్రిన్సిపల్, ఆర్ఆర్‌సి కో-ఆర్డినేటర్ కిశోర్, ఐసిటీసి కౌన్సిలర్ సురేష్, విహాన్ ప్రాజెక్ట్ పిసి గౌస్, ఎల్ డబ్ల్యూఎస్ జోనల్ సూపర్వైజర్ నాగేశ్వర్‌రావు, టీఐ ఎన్జివో ప్రోగ్రామ్ మేనేజర్ ఉదయ్ రాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మున్సిపల్ విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక రావి సాంబయ్య పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయినట్లు పాఠశాల హెచ్‌ఎం షేక్ మౌలాబీ అన్నారు. గత ఆదివారం తక్కెళ్లపాడులో జరిగిన కంబైన్డ్ గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్‌లో తమ పాఠశాలనుంచి ఐదుగురు విద్యార్థులు 11 మెడల్స్ సాధించారన్నారు. పసిడి పతకాలు 5, సిల్వర్ పతకాలు 3, కాంస్య పథకాలు 03 సాధించినట్లు తెలిపారు. 57 కిలోలు బాలికల విభాగంలో పాలపర్తి లక్ష్మీ ప్రసన్న సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో పసిడి పతకాలను సాధించారన్నారు. ధనాల



తనుశ్రీ 81 కిలోల సబ్ జూనియర్ విభాగంలో సిల్వర్ పతకం, 87 కిలోల జూనియర్ విభాగంలో బంగారు పతకం, సీనియర్ విభాగంలో బంగారు పతకం సాధించగా, బాలుర విభాగంలో కొమరగిరి శివయ్య 49 కేజీలు సబ్ జూనియర్ విభాగంలో సిల్వర్, జూనియర్ విభాగంలో సిల్వర్, యడ్ల తరుణ్ 55 కిలోల సబ్ జూనియర్ విభాగంలో సిల్వర్, జూనియర్ విభాగంలో కాంస్యం, లీలా నాగేంద్రబాబు 79 కిలోల సబ్ జూనియర్ విభాగంలో కాంస్యం సాధించినట్లు వివరించారు. వీరు ఈనెల 31న అనకాపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

ముమ్మరంగా ఖరీఫ్

(మొదటి పేజీ తరువాయి)

దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది పొగాకు సాగుకు ఎక్కువ మందిరైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రధానంగా పొగాకు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు గణనీయంగా పెరగడం వల్ల సాగర్ ఆయకట్టు పరిధిలోని పత్తిపాడు, చిలకలూరిపేట, నర్సరావుపేట, తాడికొండ తదితర నియోజకవర్గాల్లోని దాదాపు 30 గ్రామాల రైతులు పొగాకు సాగుకు సన్నద్ధం అయ్యారని తెలిసింది. సాగర్ ఆయకట్టులో వరికి ఈ ఏడాది అనుమతిచ్చినా ఇంకా పూర్తి స్థాయిలో నాట్లు ప్రారంభం కాలేదు. సాగర్ ఆయకట్టు పరిధిలోని 9 నియోజకవర్గాల్లో కనీసం 1.30 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం నాలుగు వేల ఎకరాల్లోనే వరి సాగు చేశారు. ప్రస్తుతం నారుమళ్లు పోసి ఉంచారు. కాల్వలకు పూర్తి స్థాయిలో నీరు వస్తున్నా, వర్షాలు కూడా కొంత వరకు ఆశాజనకంగా ఉన్నా ఇప్పటి వరకు రైతులు తటపటాయించారు. విత్తనాల సమస్యను ఎదుర్కొన్నారు.

రైతులు వరి సాగుపై ఇప్పటి వరకు ఆచితూచి వ్యవహరించారు. గత రెండేళ్లుగా వరి సాగుకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల ఈ ఏడాది వరి సాగు చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చునని, పంట మార్పిడి కూడా ఉపయోగపడుతుందని వ్యవసాయశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు. సెప్టెంబరు 15 వరకు వరి సాగుకు అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పల్నాడు జిల్లాలో జిల్లాలో పత్తి విస్తీర్ణం కూడా పెరగనుంది. పల్నాడు జిల్లాలో సాధారణ విస్తీర్ణం 2.65 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు 1.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. నాగార్జున సాగర్ జలాశయంకు నీరు వస్తుండటంతో ఈ ఏడాది మిర్చి సాగు పెరుగుతుందని భావించినా ఇంకా పూర్తిగా ఊపందుకోలేదు. గుంటూరు,పల్నాడు జిల్లాల్లో గత ఏడాది 1.40 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు జరగ్గా ఈఏడాది 1.80 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు జరగవచ్చునని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు 60 వేల ఎకరాల్లోనే మిర్చి సాగు చేశారు. గుంటూరు జిల్లాలో పత్తి సాగు 68 వేల ఎకరాల్లో జరుగుతుందని అంచనా ఉండగా ఇప్పటి వరకు 50 వేల ఎకరాల్లో వేశారు. జిల్లా పరిధిలోని డెల్టాలో వరి సాగు 1.64 లక్షల ఎకరాల్లో జరుగుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.29 లక్షల ఎకరాల్లో వేశారు. దాదాపు లక్ష ఎకరాల్లో వరి వెదపద్ధతిలోసాగు చేయగా మరో 29 వేల ఎకరాల్లో నాట్లు పద్ధతిలో సాగు చేశారు. మినుము, పెసర, పసుపు తదితర పంటలు మొత్తంగా 10 వేల ఎకరాల్లో సాగైంది.

హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటామని, వారు కష్టపడి పని చేసి మెరుగైన ఫలితాలు తేవాలని అన్నారు. వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడంలో సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు కీలకమని చెప్పారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కోరారు. ఎస్సీ అభ్యర్థులకు త్వరలో ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇస్తామన్నారు. సెప్టెంబర్ మొదటివారం నుంచి అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని తెలిపారు. ఇటీవల నాయుడుపేట గురుకుల పాఠశాలలో పరిశుభ్రత లేమి కారణంగా బ్యాక్టీరియా వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థుల అనారోగ్యానికి గురయ్యారు. ఇటువంటి ఘటనలు పునరావతం కావడానికి వీలు లేదని అన్నారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో ప్రతినెలా వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని చెప్పారు. దూరప్రాంతాల్లోని గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని నియమిస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యతో పాటు గత టిడిపి ప్రభుత్వ హయాంలో అమలైన ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు. అనంతరం వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కన్నబాబు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, అన్ని జిల్లాల సాంఘిక సంక్షేమ అధికారులు, ఎస్సి కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

చదవలేని పుస్తకం, రాయలేని కవితే ఫొటో

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ ఫొటోగ్రాఫర్ టి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఫొటోలు తీయడం ఒక ఎత్తైతే దానిని ప్రింట్ చేయటం సవాలతో కూడుకున్న పనిగా ఉండేదన్నారు. నేడు సాంకేతికత అభివృద్ధి చెంది ఒక్క నిమిషంలోనే మనం తీసిన ఫొటో ప్రింట్ రూపంలో వస్తోందన్నారు. ప్రధానంగా సెల్ ఫోన్ వచ్చాక ఫొటోగ్రఫీలో విస్తృతమైన అభిరుచులు వెలుగులోకి వచ్చినా ఫొటో స్టూడియోలు నడుపుతున్న వారు మాత్రం కొంతమేర ఇబ్బందుల్లోకి వెళ్లారని చెప్పారు. ఫొటోగ్రఫీ అంటే సమాజంలోని సంఘటనల గుర్తింపుకు ఒక అస్త్రంగా పనిచేస్తుందన్నారు. సమాజాన్ని కదిలించేదిగా ఫొటో ఉంటుందని, మానవత్వాన్ని సాటేదిగా నిలుస్తుందని అన్నారు. కొన్నికొన్ని ఫొటోలు విప్లవానికి కూడా దారితీస్తాయన్నారు. ప్రపంచస్థాయి ఫొటోగ్రాఫర్లుగా నిలుస్తున్న మన ఫొటోగ్రాఫర్లను గుర్తించి గౌరవించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకులు ఎక్కువగా ఆయా రంగంలో మనగలుగుతున్నారంటే విజయాలు పొందగలుగుతున్నారంటే అది ఫొటోగ్రఫీకి చెల్లుతుందన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి ఫొటోలను గుర్తు చేసుకున్నారు. వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావు మాట్లాడుతూ నేడు ఒక్కరూ ఫొటో తీసుకునే అవకాశం వచ్చినా ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లతో పోల్చుకుంటే మనం ఎందులోనూ సరితూగ లేమన్నారు. ఒక్క ఫొటో ద్వారా కొన్ని వార్తలను సృష్టించొచ్చన్నారు. ఫొటోగ్రఫీ వృత్తిలో ఉంటూ డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ చదవలేని పుస్తకంగా రాయలేని కవితగా ఫొటోగ్రఫీ నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు దాసోహం అయ్యేది ఫొటోకు మాత్రమేనని చెప్పారు. జర్నలిజం, ఫొటోగ్రఫీ విభాగాధిపతి డాక్టర్ జి.అనిత మాట్లాడుతూ ఫొటోగ్రఫీ విభాగం ఆధ్వర్యంలో మూడు ప్రత్యేకమైన ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేశామని, వర్సిటీని ఇటీవల సందర్శించిన న్యాక్ టీం కూడా ఫొటోగ్రఫీ విభాగాన్ని సందర్శించి ప్రశంసించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నాలుగు పుస్తకాలను విడుదల చేశారు. కవిత అనే ప్రత్యేక సంచికతో పాటు ఆధునిక ఫొటోగ్రఫీ పితామహుడు జార్జ్ ఈస్ట్‌మన్ జీవితంపై పుస్తకాన్ని, ఫొటోగ్రఫీ పదకోశం పుస్తకాన్ని, ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భంగా నిర్వహించిన కాంటెస్ట్‌లో విజేతలు తీసిన ఫొటోలతో ముద్రించిన క్యాటలాగ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. పోటీలకు వచ్చిన 800 పైగా ఎంట్రీలను పరిశీలించి అందులో ఉత్తమమైన ఫొటోలను ఎంపిక చేసి విజేతలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ మధుబాబు, అధ్యాపకులు డాక్టర్ మాణిక్యరావు, ఫొటోగ్రఫీ కోర్స్ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. విజయభాస్కర్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో మహిళ మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



అప్పుల బాధతో మనస్తాపం చెందిన మహిళా కూలి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ నాగేంద్ర ప్రత్తిపాడు మండలం, రావిపాటివారిపాలెం గ్రామానికి చెందిన చిన్నం కోటేశ్వరమ్మ(55) పొగాకు కంపెనీలో కూలి పనులు చేసుకొంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. గతంలో ఆమె భర్త అనారోగ్యంతో ఉన్నప్పుడు చేసిన అప్పులు, కూతురు పెళ్లి కోసం చేసిన అప్పులు తీర్చలేక కుటుంబమూ గడవక ఆవేదన చెందింది. అప్పులువాళ్లు రోజూ తిడుతున్నా కట్టలేకపోయింది. దీంతో మనస్తాపంతో సోమవారం తెల్లవారు జామున మూడు గంటల పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంది. భర్త, కుమారుడు చూసి గుంటూరు జీజీహెచ్‌కి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం మరణించింది. కుమారుడు చిన్నం జీవరత్నం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బావిలో పడి షిఫ్ట్ ఆపరేటర్ మృతి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్



వ్యవసాయ బావిలో పడి విద్యుత్ సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామానికి చెందిన బొడ్డు వెంకట్రావు(34) కంకణాలపల్లి. పాకాలపాడు గ్రామాల మధ్యలో ఉన్న వ్యవసాయ బావిలో పడి సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలే ఆత్మహత్య కారణమై ఉంటుందని గ్రామస్తులు అనుమానం. వెంకట్రావు అబ్బూరు 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో సుమారు ఏడు సంవత్సరాల నుండి షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య, మూడు నెలల బాబు ఉన్నాడు. వ్యవసాయ బావి వద్ద మృతుని ద్విచక్ర వాహనాన్ని గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇంజిన్లతో బావిలో ఉన్న నీటిని బయటకు తోడి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - విజయపురిసౌత్



స్థానిక పుష్కర ఘాటు వద్ద గల లేక్ వ్యూ గెస్ట్ హౌస్ ఖాళీ ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తి కాలిన శవం కనిపించింది. వివరాలకు.. నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాగార్జునసాగర్ ఆనకట్ట ఎగువ భాగంలో కృష్ణవేణి పుష్కర ఘాట్ పక్కన ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌస్ ఖాళీ స్థలంలో ఒక గుర్తు తెలియని 30 నుంచి 35 సం. వయస్సు గల ఒక శవం ఆనవాలు గుర్తుపట్టని స్థితిలో పడి ఉన్నది. శవంపైన దుస్తులన్నీ కాలిపోయి ఒక ఆకుపచ్చ దుప్పటి తెలుపు గుడ్డలతో ఉండి దానిపైన శవము ఉంది. దాని పక్కనే ఒక ఆకుపచ్చ తెలుపు చారలు కలిగిన సంచి ఉన్నది. శవాన్ని పరీక్షించుటకు జిల్లా నుండి క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ వచ్చి పరిశీలించి ఆత్మహత్యగా నిర్ధారించారు. వారు సేకరించిన వస్తువులలో రెండు వాటర్ బాటిల్ కలిగి ఉండి అందులో ఒకదానిలో పెట్రోల్‌గా నిర్ధారించారు. పక్కనే అగ్గిపెట్ట ధూమపానం చేసినట్టు బీడీలు కూడా గుర్తించారు. ఆదివారం రాత్రి 9 గంటలకు బతికుండగానే అక్కడే కూర్చొని ఉన్నట్లు స్థానికులు చూసినట్లు పోలీసులు వాళ్లకు తెలియజేశారు. ఘటన స్థలానికి గురజాల ఆర్డీవో రమణ, మాచర్ల రూరల్ సీఐ, ఎస్.కె నఫీజ్ భాష వచ్చారు. అనంతరం శవాన్ని మాచర్ల గవర్నమెంట్ హాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనా స్థలంలో వీఆర్వో కె.శ్రీను వీఆర్ఏ సిహెచ్ రవి కూడా ఉన్నారు విజయపురి సౌత్ ఎస్సై పట్టాభి రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చెరువులో మృతదేహం కలకలం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఐతానగర్ క్రిస్టియన్ సమాధుల తోటకి ఆనుకున్న చెరువులో స్థానికులు ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. చెరువు యజమాని పట్టణ టుటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలిని పరిశీలించారు. మృతుడు ఐతానగర్‌కు చెందిన మల్లెల సుబ్బయ్య(55)గా గుర్తించారు. మృతుడు కొబ్బరికాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. సోమవారం నరసరావుపేట మండలంలోని చిన్నతురకపాలెం గ్రామంలో టిడిపి నాయకులతో కలిసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వ్యాధుల వ్యాప్తి మొత్తం అపరిశుభ్రమైన వాతావరణం కారణంగానే జరుగుతుందని, అధికారులు శ్రద్ధ చూపితే ప్రజలకు ఆస్పత్రులతో అవసరమే ఉండదన్నారు. ప్రస్తుతం వర్షాల కారణంగా మురుగు నిలిచి దోమల వ్యాప్తి జరుగుతోందని, తద్వారా వ్యాధులు విస్తరిస్తున్నాయని అన్నారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడానికి పెద్దపీట వేయాలని ఎమ్మెల్యే పిల్పునిచ్చారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సి, ఎస్టి, వర్గీకరణ జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్ట్ 21న నిర్వహిస్తున్న భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని సంస్థ డివిజన్ అధ్యక్షులు కనపర్తి అనీల్, టౌన్ అధ్యక్షులు బండ్లమూడి నాని అన్నారు. స్థానిక స్టేషన్ రోడ్డులో ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ ఐక్యవేదిక కార్యాలయంలో పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో కె అబ్రహం, లింకన్, అక్కిదాసు, కిరణ్, యతాటి అనిల్, బోరుగడ్డ గిరి, యాంద్రాపాటి స్టాలిన్, శ్యామ్, బడుగు రమేష్ తదితరులు పాల్గున్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 36,162
మిర్చి ఎగుమతి	: 33,928
మిర్చి నిల్వ	: 20,098

మిర్చి ధరలు

	రూపాయలలో
334	7500 - 17000
నెం.5	8,500 - 12,000
273	10000 - 11,500
341	9,000 - 15,500
నాన్ ఎసి	
తేజ	7500- 18,800
బడిగి	9,000 - 14,500
దేవనూరు డీలక్స్	9,000- 13,000
తాలుకాయలు	4,500 - 11,000
ఎసి	
334	8000 -16000
నెం.5	11700 - 14200
273	11500 - 14000
341	10,000 - 10,000
4884	12,000 - 13,500
తేజ	8,500 - 18,500
బడిగి	9,000 - 12,500
దేవనూరు డీలక్స్	11,000- 13,500
తాలుకాయలు	5,000 - 10,000

మహారాజశ్రీ తెనాలి అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Debtor I.P.No.31/2022

బిట్వీన్ :
మున్నంగి సతీష్ ..... పిటిషనర్
మరియు
షేక్ కరీమ్ మరియు ఇతరులు ... . రెస్పాండెంట్స్
టు :

2nd Respondent : Lokam Venkateswara Rao S/o Anjaneyulu, R/o Door No.1-43, Chiluvuru Village, Duggirala Mandalam, Guntur District.
8th Respondent : Valiveti Lakshminarayana S/o Nageswara Rao, Hindu, Manipal Hospital, Near Varadhi, Tadepalli Village & Mandalam, Guntur District.
9th Respondent : Gudeti Sambireddy S/o Guravareddy, R/o Kunchanapalli Village, Mangalagiri Mandalam, Guntur District.
15th Respondent : Shaik Mohammad Firoj S/o Ibrahim, R/o Jenda Chettu Centre, Duggirala Village & Mandalam, Guntur District.
19th Respondent : Kommuri Nataraj S/o Narasimha Rao, Behind Municipal Park, Repalle, Guntur District now Bapatla District.
20th Respondent : Fareed Masthan S/o Subhani, Ankireddypalem,.
Guntur to Chilakalurupet High Way, Near Sakshi Office, Guntur.
21st Respondent : Alla Nagireddy S/o China Basivireddy R/o Munnangi Village, Kollipara Mandalam, Guntur District.
22nd Respondent : Podagara Prasanth S/o Kiran Kumar, Opp. Ambedkar Statute, Sekuru Village, Chebrolu Mandalam, Guntur District.
23rd Respondent : Podagara Vinodh S/o Kiran Kumar, Opp. Ambedkar Statute, Sekuru Village, Chebrolu Mandalam, Guntur District.
26th Respondent : Varikuti Nagaiah S/o Sambaiah, R/o Kunchavaram Village, Kollipara Mandalam, Guntur District.

పై నెంబరు పిటిషన్లో మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పై పిటిషన్లో నోటీసులు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసి నదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ పిటిషన్ను ది.03-09-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥ లకు మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 03-09-2024

వెలినేని రాఘవయ్య,
అనంతగిరి నాగవిజయకుమార్,
పిటిషనర్ తరుపు అద్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. 123/2020

బిట్వీన్
Vaggala Sarojini Devi ....వాది
ఎదిరి
Athota Jones and others ... ప్రతివాదులు
To,
D4 : Neelam Gopi, S/o Krishna, Door No. 7-3-64/11A, Pillalamarri vari street, Ganganamma pet, Tenali.

పై నెంబరులో వాది మీపై సదరు కోర్టులో స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ దావా దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది.6-9-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 6-9-2024

పి.భూషణం,
వాది తరపు అద్వకేటు,
తెనాలి. సెల్ నెం : 9849575998

నోటీసు

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION): GUNTUR
I.A. No.158/2024 in O.S.No. 172 / 2018

Between:
Chennam Lakshmi Padmavathi ...Petitioner/Plaintiff
And
Oggu Srinivasa Rao & Others ...Respondents/Defendants
To,
R-2/D-2: Sk. Bude Saheb,S/o.Sk.Pakeer Saheb, R/o. Door No.4-16-555, 4th lane, Pottisriramulu Nagar, Guntur.
R-4/D-4: Modadugu Siva Rama Krishna,S/o.Not known to the plaintiff, C/o.Tirumalsetty Mohana Rao.
R-5/D-5:K.Brahma Naidu, S/o.Not known to the plaintiff,C/o.Tirumalsetty Mohana Rao.
R-6/D-6: Tirumalsetty Mohana Rao, S/o.Rangaiah,
R-4 to **R-6** are R/o.H.No.33-19-47, Old Guntur, Guntur.

పైనెంబరు దావాలోని ఐ.ఏ.158/2024 పిటీషన్‌లో రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు నోటీస్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్స్/ప్రతివాదులు **ది.28-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారిఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

చాగంటి రఘురామి రెడ్డి, పిటీషనరు/ వాది తరపు న్యాయవాది,
7/4 అరండల్ పేట, గుంటూరు. సెల్ : 9848365050

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO: 60/2022
IN
O.S.NO: 309/2019

ఇప్పల నర్సిరెడ్డి ...... డి.హెచ్.ఆర్
V/s
రావూరి వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వరరావు..జె.డి.ఆర్
To
రావూరి వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వరరావు
S/o సుబ్బయ్య @ సుబ్బారావు, వెంకటేశ్వర స్వామి గుడి వెనుక, లాల్‌పురం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరు E.Pలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికిని తీసుకోన కుండా కాలయాపన చేస్తున్నందున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబరు E.P. తేది : 23-9-2024 కి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా కానీ, లేక వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

ఇంటూరి హనుమంతరావు బి.కాం,.బిఎల్.
అద్దంకి డి.హెచ్.ఆర్ తరపు అద్వకేట్,అద్దంకి.
తేది : 20-8-2024 సెల్ నెం : 9849045636

In the Court of : Principal Senior Civil Judge, Rajampet.

CNR Number : APKD080002392023
Case Number : EP/0000032/2023
OS Number : 225/15

N.Chinna Guravaiah Versus Kaluva Ananad Kumar

పైన కనపరచిన డిహెచ్ ఆర్ జెడి ఆర్ అగు నీ పై నీ జీతమును జప్తుకోరుతూ పై కోర్టులో ఈపి దాఖలు చేసియున్నారు. ఆక్షేపనలు ఉన్నయెడల 21.08.2024 ఉదయం 10:30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా కాని హాజరై మనవి చేసుకోవలెను, లేనంతట మీ పరోక్షమున కోర్టు ద్వారా తీర్మానించబడును.

బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు
డి.కరుణాకర్ రాజు,
డి హెచ్ ఆర్ ఫరం న్యాయవాది,
రాజంపేట,
అన్నమయ్య జిల్లా.

బహిరంగ ప్రకటన

కర్పూరపు శిరీష తండ్రి రమేష్ అను నేను నా యొక్క 10వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్‌ను ఫొటోస్టాట్ తీసుకొను నిమిత్తం 5 రోజుల క్రితం నా ఇంటి నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దకు వెళ్లి చూసుకొనగా లేదు. ఎక్కడో పడిపోయినది. దొరక లేదు. కావున ఎవరికైనా దొరికినచో సెల్ నం. 9912166549..కి ఫోన్ చేసి ఇవ్వ గలరు. లేనిచో ఈ క్రింద అడ్రస్సుకు తెచ్చి ఇవ్వగలరు.

నా అడ్రస్సు
కర్పూరపు శిరీష, తండ్రి రమేషు,
డోర్ నెం. 25 - 111, సుబ్బయ్య తోట,
చిలకలూరిపేట (పోస్ట్ అండ్ మండల),
పల్నాడు జిల్లా., సెల్.9912166549...

IN THE COURT OF ADDITIONAL DISTRICT JUDGE-IV AT PONNERI
M.C.O.P No. 327 OF 2023

Pujari Padmavathi & 6 Others ....Petitioner
-VS-
Shaik Mastan Vali S/o. Dada Saheb ....Respondents

To:-
R1- Shaik Mastan Vali S/o. Dada Saheb
No.3-62, Lalugari bajar, Dachepalli,
Pal Nadu, Andhra Pradesh - 522414.

PAPER PUBLICATION

Please take notice that the above M.C.O.P No. 327 / 2023 has been posted for your appearance on: **03-09-2024** before the Additional District Judge-IV at Ponneri. Hence you are requested to appear before the Hon'ble court on: **03-09-2024** at about 10.30 A.M. failing which you will be set exparte and the case will be decided on merits.

Hg : 03-09-2024

G. LOGU
S. SUTHISH
Counsel for Petitioners



బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల నుండి ఎయిమ్స్‌కు బస్సు సర్వీసు

ప్రారంభించిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

ప్రజాశక్తి-మాచర్ల

మంగళగిరిలోని ఎయిమ్స్ సేవలను పల్నాడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మాచర్ల-మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి నూతన బస్సు సర్వీసును స్థానిక బస్‌స్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఎయిమ్స్‌లో అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం అందుతుందని, ఇక్కడి ప్రజలకు ఆ వైద్యసేవలను పొందడానికి వీలుగా ఎంపి శ్రీకృష్ణదేవరాయలు చొరవతో ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును ఏర్పాటు చేశారని చెప్పారు. బస్సు ఉదయం 6.20కు మాచర్ల నుండి బయలుదేరి 10.45కు ఎయిమ్స్‌కు చేరి అక్కడి తిరిగి వస్తుందని, మళ్లీ మాచర్ల నుంచి మధ్యాహ్నం 12.45కు బయలుదేరి సాయంత్రం 5.10కి వైద్యశాలకు చేరి, తిరిగి వస్తుందని వివరించారు. మాచర్ల, రెంటచింతల, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి ప్రాంత ప్రజలకు ఈ బస్సు సర్వీసులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ పిచ్చయ్య, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, కె.దుర్గారావు, బి.శ్రీనివాసరావు, కె.శివారెడ్డి, జి.శ్రీనివాస్‌యాదవ్, మదార్‌సాహెబ్, షేక్ అన్వర్, కె.శివ, శేషు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

ఇంటి పట్టాల కోసం కాందిశీక మహిళల వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఇంటి పట్టాలు మంజూరు కోసం గ్రీవెన్స్‌లో పలువురు మహిళలు విన్నవించారు. మండలంలోని కంకణాలపల్లి పంచాయతీ పరిధిలోని వావిలాల నగర్‌కు చెందిన ఆరుగురు కాందీశక మహిళలు సోమవారం తహశీల్దార్‌ను కలిసి ఫిర్యాదు ఇచ్చారు. వీరికి2018 డిసెంబర్ 28న అప్పటి తహశీల్దార్ సర్వే నంబర్ 173/1లో ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున ఇంటి స్థలం కేటాయించి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేశారని, 2019లో గృహ నిర్మాణం కోసం గ్రామ సచివాలయానికి వెళితే వైసిపి నాయకులు ఇళ్లు మంజూరు కాకుండా అడ్డుకున్నారని చెప్పారు. పట్టాలుంటేనే ఇళ్లు మంజూరు చేస్తామని అధికారులు చెప్పారని, తమకు పట్టాలు ఇవ్వాలని కోరగా విచారణ చేసి మంజూరు చేస్తామని తహశీల్దార్ హామీనిచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మహిళలు సుబ్రహ్మణ్యం దుర్గమ్మ, మురళీ దాసన్ లక్ష్మి, రమేష్ ధనలక్ష్మి, సత్యశీలన శకుంతల, పోలిశెట్టి నాగేంద్రమ్మ ఎస్.కృష్ణవేణి. టిడిపి నాయకులు సోలనంబీ, మోహన్, ధన్‌పాల్ ఉన్నారు.

సాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత

ప్రజాశక్తి - విజయపురిసౌత్



నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుండి నీటి వరద రాకపోవడంతో సోమవారం క్రస్ట్ గేట్లను అధికారులు మూసివేశారు. గత వారం నుండి రెండుగేట్లు, నాలుగు గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. సాగర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం నీటిమట్టం 589.80 అడుగుల వద్ద ఉంది. ఇది 311.4474 టీఎంసీలకు సమానం. కుడి కాల్వ ద్వారా 8,067 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 5,367 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 26,796 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం 42,630 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

ఆధార్, రేషన్ కార్డులు వెంటనే ఇవ్వండి

- **వెట్టిచాకారి బాధిత యానాది కుటుంబాలను పరామర్శించి ఎస్టీ కమిషన్ సభ్యులు**
- **సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు సూచనలు**



వినతిపత్రం స్వీకరిస్తున్న సోమశంకరనాయక్

ప్రజాశక్తి - వినుకొండ

కలవ వ్యాపారి వద్ద మూడేళ్లు వెట్టి చాకిరికి గురై ఇటీవలే విముక్తి పొందిన యానాది కుటుంబాలను ఎస్టీ కమిషన్ సభ్యులు వడితే సోమశంకర నాయక్ సోమవారం పరామర్శించారు. వారం రోజులుగా నూజెండ్ల మండలం కమ్మవారిపాలెం యానాది కాలనీలో తల దాచుకుంటున్న బాధితులైన మల్లవరపు సుబ్బారావు- మరియమ్మ, పొట్లూరి అంజయ్య- కొండమ్మ, మల్లవరపు నరసింహం- నాగలక్ష్మి,నంబూరి అంజయ్య, మల్లవరపు దుర్గారావు- అనిత, నంబూరి కావయ్య, బ్రహ్మమ్మ కుటుంబాలతో మాట్లాడి వారి కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు స్థానిక ఎస్టీ కాలనీలో మరో 10 కుటుంబాలకు ఆధార్ కార్డులు లేవని తెలిసి ఆయన ఆశ్చర్యానికి గురయ్యారు. ఆధార్ కార్డులు, పిల్లలకు బర్త్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, ఆర్డీవో ద్వారా ప్రత్యేక అనుమతి తీసుకొని వెంటనే ఇవ్వాలని తహశీల్దార్ రమేష్‌ను కోరారు. ఎస్టీలతో వెట్టి చాకిరి చేయించుకున్న కలప వ్యాపారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెట్టి చాకిరి కేసు కూడా నమోదు చేయాలని వినుకొండ రూరల్ సిఐ సుధాకర్‌కు సూచించారు. ఇన్ని గిరిజన కుటుంబాలకు ఇన్నేళ్లుగా ఆధార్, రేషన్ కార్డులు లేకపోవడం, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోవడం, కనీసం తాగునీరు వంటి మౌలిక వసతులు లేకపోవడం సిగ్గుచేటన్నారు. న్ని శాఖల అధికారులు సంయుక్తంగా పనిచేసే గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కమ్మవారిపాలెంలోనే ఆరు కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని, ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం చేపట్టగానే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తహశీల్దార్‌కు చెప్పారు. యానాది కాలనీలో అంగన్వాడి కేంద్రం, పాఠశాలను సత్వరమే ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజనులు పడుతున్న ఇబ్బందులను ఎస్టీ కమిషన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించి కమిషన్‌కు నివేదించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి లోతేటి వరలక్ష్మి, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థిని హత్యాచారంపై ప్రజా సంఘాల నిరసన

ప్రజాశక్తి-సత్తెనపల్లి



కోల్‌కతాలో వైద్య విద్యార్థినిని దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను వెంటనే శిక్షించాలని ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజిని, పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ డిమాండ్ చేశారు. ఈ మేరకు సత్తెనపల్లి పట్టణంలో సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పుతుంబాక భవన్ నుండి తాలూకా సెంటర్ వరకు ప్రదర్శన సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా రజిని, ఉమశ్రీ మాట్లాడుతూ బెంగాల్ ముఖ్యమంత్రి మహిళ అయినా అక్కడ మహిళకు రక్షణ కరువైందన్నారు. వైద్య విద్యార్థినిని అతికిరాతికంగా చంపిన మానవ మృగాలను పట్టుకోకుండా ఏమీ ఎరగనట్టుగా సానుభూతిగా మమత బెనర్జీ ఒక ప్రదర్శన చేసి చేతులు దులిపేపుకున్నారని విమర్శించారు. మహిళలకు రక్షణ లేదని, ఆడపిల్లలను చదువులకు పంపటానికి భయపడుతున్నామని తల్లితండ్రులు వాపోతున్నారని అన్నారు. సంఘటనను కాలేజీ ప్రిన్సిపాల్ ఆత్మహత్యగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.అమూల్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎ.వీరబ్రహ్మం మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు, హత్యలు లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళల రక్షణకు సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జె.స్పందన, పి.శివ, సీత, ఈశ్వరమ్మ, జె.రాజ్ కుమార్, కె.శివదుర్గారావు, జి.మస్తాన్‌రావు, టి.లక్ష్మి, షేక్ ఆయిషా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి శివపార్వతి, నాయరకులు సౌజన్య పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులకు విద్యార్థులు వినతి

ప్రజాశక్తి - వినుకొండ



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును పట్టణంలోని కొత్తపేటలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీకి వచ్చే విద్యార్థుల్లో అధిక శాతంపేద విద్యార్థులేనని, నియోజకవర్గంలోని దూర ప్రాంతాల నుంచి ఉదయాన్నే కళాశాలకు వస్తున్నామని చెప్పారు. తాము వచ్చే సమయానికి ఇంటి వద్ద భోజనం సిద్ధం కావడం లేదని, మధ్యాహ్న భోజనం లేకపోవడం వల్ల ఆకలితో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలైతే వేలాదిమంది విద్యార్థులకు ప్రయోజనం జరుగుతుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని యువగళం పాదయాత్రలో లోకేష్ హామీనిచ్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలుకు కృషి చేస్తామని చెప్పారు.

అర్హులైన పేదలకు రేషన్ కార్డులివ్వాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

జిల్లాలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులివ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారవు డిమాండ్ ఏశారు. నిజమైన లబ్ధిదారులు చాలా మంది సామాజిక పింఛన్లు మంజూరు కాక ఇబ్బంది పడుతున్నారని, వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ సమావేశం కొట్టె కరుణాకరరావు అధ్యక్షతన సోమవారం మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితంగా గత అనేక సంవత్సరాలుగా కొత్తగా ఇళ్లు వేసుకుని వేలాది కుటుంబాలు తాడేపల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్నాయని తెలిపారు. నిజమైన పేదలైన వీరందరికీ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని పేదలందరినీ గుర్తించి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం రాజధానిలో పేదలకు ఇవ్వాలనుకున్న ఇళ్లస్థలాలు, పట్టాలు కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఆ స్థలాలు పేదలకు ఇవ్వడం చెల్లదని రద్దు చేసిన నేపథ్యంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి మరోచోట ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. రైల్వే స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు తాను అధికారంలోకి వస్తే ఎక్కడ ఉన్న వారికి అక్కడే స్థలాలు రెగ్యులరైజేషన్ చేసి పట్టాలిస్తామని మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు తేవడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతిపక్షాలను అన్నింటినీ కలుపుకుని పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధించడానికి కృషి చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి మీద ఎక్కువగా ఆధారపడిన సంగతిని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సిఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఇచ్చే పిలుపును అందుకుని ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వర్గ సభ్యులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు, గాదె సుబ్బారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు వేముల దుర్గారావు, డి.విజయభాస్కరరెడ్డి, వై.బర్నబస్, ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం రామారావు



పోలీసు అధికారులకు రాఖీ కడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ పండుగ

ప్రజాశక్తి-గుంటూరు

రాఖీ పండుగను పురస్కరించుకొని అమ్మాయిలపై దాడులను అరికడదాం..సోదర భావాన్ని పెంపొదిద్దాం అనే నినాదంతో తయారు చేసిన రాఖీలను ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం విద్యా సంస్థలు, పలు కార్యాలయాలు, పోలీసు స్టేషన్లలో కట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా గరల్స్ కన్వీనర్ టి.సుచరిత మాట్లాడుతూ అమ్మాయిలపై రోజురోజుకీ దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఇటీవల కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘోరమైన దాడి ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రతి రోజూ దేశంలో ఏదో ఒక మూల బాలికలపై లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు, యువత సోదర భావంతో మెలగాలనే ఉద్దేశంతో రాఖీలు కడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, జిల్లా సహాయకార్యదర్శి పవన్, సభ్యులు శ్వేత పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రభుత్వ అధికారులకు, పోలీసులకు ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా నాయకురాలు బి.బుజ్జి మాట్లా డుతూ గత రెండు నెలల నుంచి ఆడపిల్లలపై జరుగు తున్న హత్యాచారాలను అరికట్టాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరిలో సోదర భావం ఉండాలన్నారు. కొద్దిరోజుల క్రితం కలకత్తా లో డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులకు కఠిన శిక్ష విధించా లని డిమాండ్ చేశారు. సిఐ సుధాకర్‌కు ఆమె రాఖీ కట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెనాలి కార్యదర్శి కె సుభాష్, ఉపా ధ్యక్షుడు వై శశికాంత్, సభ్యులు కె శరణ్, పి సాంబ, పాల్గొన్నారు.



పట్టణ టు టౌన్ సిఐతో ఎస్ఎఫ్ఐ నాయకులు

ఈస్టు ట్రాఫిక్ సిఐగా అశోక్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన సి.ఐగా ఎ.అశోక్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

డీఎస్పీగా మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు నార్త్ జోన్ డిఎస్‌పిగా సిహెచ్ మురళీ కృష్ణ సోమవారం మంగళగిరి డిఎస్పీ కార్యాల యంలో బాధ్యతలు స్వీక రించారు. డీఎస్పీగా బాధ్య తలు స్వీకరించిన మురళీకృష్ణ కు పట్టణ సిఐ డి వినోద్ కుమార్ బొకే అంద జేసి అభినందనలు తెలియ జేశారు.



డిఎస్‌పికి బొకే అందజేస్తున్న సిఐ

ఎం టిఎంసి విలీన గ్రామాల మున్సిపల్ కార్మికుల

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఏంటీఎంసీ లో విలీనమైన 21 గ్రామాల ఆప్కాసులోకి తీసుకోబడిన మున్సిపల్ కార్మికులకు గత మార్చి నెల నుండి పెండింగ్ ఉన్న బకాయిలను వెంటనే ఇవ్వాలని, కార్మికుల ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు మంగళగిరి ఎంటీఎంసీ కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శకుంతలా దేవికి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు కార్మికులతో కలసి వినతి పత్రం అందజేశారు. పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు పనిముట్లు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కొందరు సూపర్వైజర్లు కార్మికుల వద్ద నుండి పనిముట్లు తెచ్చుకొని పనిచేయాలని చెబుతున్నారని, ఇది సరైనది కాదని కార్మికులందరికీ పనిముట్లను ఎంటిఎంసి నుండే అందజేయాలని వారు కోరారు.మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు ,చెప్పులు, యూనిఫామ్ వెంటనే అందచేయాలని వారు కోరారు. అర్జీ అందజేసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఎం.రవి, బూరుగ వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, వై.కమలాకర్, వెంగమ్మ, మంగయ్య, ఆదిలక్ష్మి, కొండలు, డేవిడ్, సుందర్రావు తదితరులు ఉన్నారు.



అడిషనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

కృష్ణాపశ్చిమ డెల్టాకు 800 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి - తెనాలి

కష్ణ పశ్చిమ డెల్టాకు 800 క్యూసెక్కులు నీరు విడుదల చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం తెనాలి డివిజన్ కమిటీ సోమవారం సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ కు వినతి పత్రం సమర్పించారు. పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్‌కి రూ.మూడు కోట్ల నిధులు కేటాయించి 26 వేల ఎకరాల పంటలకు సాగునీరు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అయితానగర్ మహిళా పాడి రైతులకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని, ఆ విధంగా పాడి చేసుకునే వారికి పశుగ్రాసం కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళతామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ములకా శివసాంబిరెడ్డి తెలిపారు. 2023-24 సంవత్సరంలో మిచౌంగ్ తుపానుకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని, కొల్లిపర మండలం వల్లభాపురం జాయింట్ లయ బిలిటీ మహిళా గ్రూపుకు రుణ సదుపాయం పెంచాలని వినతిపత్రం సమర్పించినట్లు సాంబిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు, మహిళా పాడి రైతులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సాంబిరెడ్డి తదితరులు

వీధుల్లో కుక్కలను నియంత్రించాలి : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వీధి కుక్కల సమస్య అధికంగా ఉన్నదని, వీటి నియంత్రణ పై దృష్టి పెట్టండనీ అధికారులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. సోమవారం గుం టూరు 20వ డివిజన్ సంపత్ నగర్ కొబ్బరి తోటలో గల వెర్మి కంపోస్టింగ్ యూనిట్ ని ఆకస్మిక తనిఖీ చేసిన గుం టూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్లా మాధవి గారు. వెర్మి కంపోస్టింగ్ యూనిట్ నిర్వహణకు సంబంధిం చిన వివరాలను ఆరా తీసి ఎన్ని టన్నుల వ్యర్థానికి ఎంత వెర్మీ కంపోస్టులు తయారు చేస్తున్నారు అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలానే నగరంలో వీధి కుక్కల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు.

టిటిడి అదనపు ఈఓతో జిఎస్‌టి కమిషనర్ భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎ.పి కస్టమ్స్ కమిషనర్‌గా వ్యవహరించి, ప్రస్తుతం తిరుమల, తిరుపతి దేవస్థానం అడిషనల్ ఈ.ఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరిని ప్రస్తుత ఎ.పి కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి సోమ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కస్టమ్స్ శాఖకు చెందిన అంశాలపై చర్చించారు. తిరుమల పవిత్రత మరింత కాపాడాలని, దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని నరసింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చౌదరికి పుష్పగుచ్ఛం అందించి నరసింహారెడ్డి అభినందనలు తెలిపారు. నరసింహారెడ్డి ప్రస్తుతం విజయవాడలోని కస్టమ్స్ హెడ్ క్వార్టర్స్ కమిషనర్‌గా కొనసాగుతూ, గుంటూరు, తిరుపతి సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ గా కూడా వ్యవహరిస్తున్నారు.



సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్ ను సత్కరిస్తున్న రైతులు, నాయకులు

సబ్‌కలెక్టర్‌కు పసుపు రైతుల అభినందన

ప్రజాశక్తి - తెనాలి

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో పసుపు పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచిన సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌ను ఏపీ పసుపు రైతుల సంఘం అభినందించింది. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయనను ప్రత్యేకంగా కలిసిన రైతుల బృందం మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు అండగా నిలచి క్వింటాలుకు రూ. 7 వేలు ఇచ్చేందుకు సబ్ కలెక్టర్ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు, అగ్ని బాధిత పసుపు రైతుల సంఘం కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య, పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివ సాంబిరెడ్డి, చంద్రశేఖర్, చందు సత్యనారాయణ, గద్దె శ్రీహరి, జెట్టి బాలరాజు, వై బ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పెదనందిపాడులో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దోషులను కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

కలకత్తాలోని ట్రైనీ డాక్టర్ పై జరిగిన సామూహిక అత్యాచారం, హత్యకు నిరసనగా సోమవారం పెదనందిపాడు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గద్దె అభిలాష్ మాట్లాడుతూ మహిళల భద్రతపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అత్యాచారానికి పాల్పడిన దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని, మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కే భాగ్యరాజు.డి అభిరామ్ ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



లోహిత్ కుమార్‌ను అభినందిస్తున్న ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం తదితరులు

బ్యాడ్మింటన్‌లో విజేతగా ఫొటోగ్రఫీ విద్యార్థి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో డిప్లమా ఇన్ ఫోటోగ్రఫీ కోర్స్ అభ్యసిస్తున్న బి. లోహిత్ కుమార్ బ్యాడ్మింటన్‌లో విజేతగా నిలిచారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐ సి ఎస్ ఐ) అమరావతి, గుంటూరు చాప్టర్ గుంటూరులో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పురుషుల సింగిల్స్ విభాగంలో లోహిత్ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఏఎన్‌యూ ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి. అనిత, ఫోటోగ్రఫీ అధ్యాపకులు టి. శ్రీనివాస రెడ్డి తదితరులు లోహిత్ కుమార్‌ను అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



ఉత్తమ ఇంజినీర్ రమేష్‌కు సన్మానం

ప్రజాశక్తి - అమరావతి

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా పల్నాడు జిల్లా నుండి ఉత్తమ ఇంజనీర్‌గా అవార్డు తీసుకున్న అమరావతి మండల పంచాయతీరాజ్ ఎఇ దండమూడి రమేష్ బాబుని అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఇ రమేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రజలు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో ఏఓ ప్రతాప్, నరుకుల్లపాడు మాజీ సర్పంచి మాచవరపు నాగేశ్వరరావు, వాడపర్తి పుల్లారావు, మేకల శివశంకర్, మండల పరిషత్ సిబ్బంది, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంటలకు ఈ-క్రాప్ నమోదు చేయండి

ప్రజాశక్తి - పిడుగురాళ్ళ

పంటలకు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి అని పిడుగురాళ్ళ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. సోమవారం మండలంలోని కామేపల్లి గ్రామంలో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లడుతూ పంటలు సాగు చేసే ప్రతిరైతూ ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. అలాగే తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు చేయించుకోవడం వల్ల ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కోనుగోలు, ఉచితపంటల బీమా, సున్నా వడ్డీ రుణాలు, ప్రకృతి వైపరీత్యాల వలన పంటనష్టం జరిగితే పంట నష్ట పరిహారం, వ్యవసాయ ఉత్పాదాకాల మీద రాయితీ వంటి సౌకర్యాలు ఉంటాయని తెలియజేశారు. ఆగస్టు 15లోపు నమోదు చేసుకోవాలన్నారు. నమోదుకు ఆధార్ కార్డ్,పట్టా పాస్ బుక్, ఎండోమెంట్ రసీద్ జిరాక్స్‌లను సేవాకేంద్రంలో నమోదు చేసుకోవచ్చునని తెలియజేశారు.

'ఓపెన్ ఇంటర్'ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - బెల్లంకొండ

చదువు మధ్యలో ఆగిపోయిన వారు ఇంటివద్ద నుండి విద్యనభ్యసించాలనుకునే వారు ఓపెన్ ఇంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల బెల్లంకొండ ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. మండల పరిధిలో పదో తరగతి పాసై ఇంటర్మీడియట్ విద్య రెగ్యులర్‌గా అభ్యసించలేని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఒక వరంలా ఓపెన్ ఇంటర్ విద్యను తీసుకొచ్చిందన్నారు. దీనిని గత విద్యాసంవత్సరం నుండి ప్రారంభించారన్నారు. రెగ్యులర్‌గా కళాశాలకు వెళ్లలేని, ఆసక్తి ఉన్న వారు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించన్నారు.

వేరుశనగ, కంది పంట సాగుపై అవగాహన

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండలం బెల్లంకొండ గ్రామంలోని వేరుశనగ, కంది పంటలపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారి డి.క్రిష్ణయ్య సోమవారం అవగాహన కల్పించారు. పంటను పరిశీలించి వేరుశనగలో శనగపచ్చ పురుగును గమనించి నివారణకుగాను ఐదుశాతం వేపగింజల కాషాయం లేదా వేప నూనె ఐదు మి.లీ లీటర్ నీటికి లేదా క్లోర్ పైరిఫాస్ 2.5 మి.లీ నీటికి చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించినారు. ఇనుప దాతు లోపం వలన పల్లాకు తెగులు లక్షణాలు కనిపిస్తున్నాయని నివారణకు గాను అన్నబెది, నిమ్మ ఉప్పు ద్రావనం పిచికారి చేసుకోవాలని తెలిపారు. కందిలో చీడపీడ లేనందున ఎటువంటి మందులు పిచికారి చేయవలసిన అవసరం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్యాంప్రకాష్ బహుళ విస్తరణాధికారి మరియు గ్రామ రైతులు పాలుగోన్నారు.

ఎస్‌పి గ్రీవెన్స్‌లో మోసాలపై ఫిర్యాదులు



ఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

గ్రీవెన్స్‌సెల్‌కి వచ్చిన ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని త్వరితగతిన విచారణ చేపట్టి కార్యక్రమంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పోలీసుల వ్యవహరించాలని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సిబ్బందికి సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆస్తి, కుటుంబ తగాదాలు, ఉద్యోగం పేరిట మోసాలు, పంటలు కొనుగోలు రైతులకు డబ్బులు చెల్లించకుండా వ్యాపారులు చేసిన మోసాలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని ఎస్పీ తెలిపారు.

బెట్టింగ్ రాయుళ్ల వేధింపులు..

కుమారుడు అదృశ్యంపై తల్లిదండ్రుల ఫిర్యాదు



ఇటీవల సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తమ కుమారుడు లోకేశ్వరరెడ్డి రూ.10లక్షలు పందెం కాశాడని, ఆ డబ్బుకు తాను అడ్డం ఉన్నట్లు కుమారుడు స్నేహితులు అదే గ్రామానికి చెందిన విత్తన దుకాణం యజమాని ఇండ్లమూరి తిరుపతిరావు, కసిందల హరిబాబు ఇటీవల తన దృష్టికి తీసుకువచ్చారని, దీనికి ముందే రెండు నెలల నుండి కుమారుడు కనిపించడం లేదని నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఏరువ శివారెడ్డి, రమణ దంపతులు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వేధింపులు తాళలేక రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా రూరల్ పోలీసులు అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కుమారుని ఆచూకి కనుగొనాలని వేడుకున్నారు.

ఉద్యోగం మానేస్తామన్నా వేధింపులకు పాల్పడుతున్నారు

వైసిపికి చెందిన వారమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉద్యోగం మానేయాలని వేధింపులకు పాల్పడుతున్నారని, ఈ నేపథ్యంలో తన భర్త బ్రహ్మారెడ్డిని ద్విచక్ర వాహనంతో ఢీకొట్టి దాడి చేశారని చివరకు రాజీనామా చేసేందుకు సిద్ధ పడినప్పటికీ టిడిపి నాయకులు కేసనపల్లి నరేష్ తదితరులు ఇబ్బందులు పెడుతున్నారని వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామానికి చెందిన యానిమేటర్ సూరెడ్డి ఈశ్వరి ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని వేడుకున్నారు.

బంధువులే నివాస స్థలం కబ్జా చేశారు



భర్త మృతి చెందడంతో సత్తెనపల్లిలో కుమార్తెల వద్ద నివాసం ఉంటున్నానని ఇదే అదునుగా భావించిన సమీప బంధువు దేవెళ్ల ఏసు పాదాలు వినుకొండ పట్టణం ఇందిరా నగర్ కాలనీలో కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం మంజూరు చేసిన మూడు సెంట్ల స్థలంలో గృహ నిర్మాణం చేపట్టాడని దీనిపై పెద్దల సమక్షంలో నగదు చెల్లిస్తానని ఒప్పుకుని నిర్ధేశించిన సమయానికి డబ్బులు మళ్ళీ ఇబ్బందులు పెడుతున్నారని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని వినుకొండ పట్టణం ఇందిరా కాలనీకి చెందిన దేవెళ్ల నరసమ్మ ఫిర్యాదు చేశారు.

కుమార్తెకు కొలువు ఇప్పిస్తామని

విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి మోసంపై ఫిర్యాదు..



కుమార్తెకు యూనియన్ బ్యాంక్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని 2021లో రూ.ఐదులక్షలు తీసుకొని మోసం చేసిన విశ్రాంత యూనియన్ బ్యాంక్ ఉద్యోగి జవంగుల మల్లయ్య ఆయన కుమారుడు మల్లేశ్వరరావులపై చర్యలు తీసుకోవాలని నరసరావుపేట పట్టణానికి చెందిన దివ్యాంగులు శెట్టిపల్లి శ్రీనివాసరావు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 2017లో వాటిల్లిన రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగిపోగా కాలు పాక్షికంగా దెబ్బతిందని, ప్రమాదం నేపథ్యంలో పరిహారం కింద వచ్చిన నగదును పెద్ద కుమార్తెకు కొలువు కోసం డబ్బులు చెల్లించగా మోసం చేసారని న్యాయం చేయాలని వేడుకున్నారు.

అప్పుల వాళ్లకు పొలం ఇస్తే రోడ్డుకు లాగారు



వరుసగా సాగులో నష్టాలు. మా పొలం పక్కనే ఉన్న మరో పొలం విక్రయానికి వచ్చింది. వస్తే అప్పు చేసి కొనుగోలు చేసిన నేపథ్యంలో రూ.30 లక్షలకుపైగా అప్పుల పాలయ్యాను. ఆ అప్పు తీర్చడానికి పెద్దల సమక్షంలో ఉన్న రూ.30 లక్షలకుపైగా విలువైన ఐదు ఎకరాల పొలాన్ని అప్పుల వాళ్లకు అప్పజెప్పి ఇంటి వరకు తమ కుటుంబానికి ఉండేలా ఒప్పందం చేసుకున్నాను. పెద్దల సమక్షంలో ఒప్పుకుని తిరిగి అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అండదండలతో మళ్లీ తన ఇంటి నుండి బయటకు లాగారు. వృద్ధులైన తల్లిదండ్రులు చిన్న చలమయ్య ఈశ్వరమ్మలపై దాడి చేశారు. భార్య ఇద్దరు కుమార్తెలు చిన్న కుమారుడు తల్లిదండ్రులతో రోడ్డున పడ్డానని, దీనిపై వినుకొండ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. విచారణ జరిపి న్యాయం చేయాలని వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామానికి చెందిన బాధితుడు నూలి పెద్దపుల్లయ్య అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కోలా వీరాంజనేయులు, కొణతం శ్రీరాములు, ఆర్ఎంపి డాక్టర్ కోలా నాగేశ్వరరావు, కోలా నాగాంజనేయులు, శెట్టి పెదలింగయ్య, సిద్ధి యలమంద తదితరులపై ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని తనకు తన కుటుంబానికి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

ఆస్థి మొత్తం కాజేసి రోడ్డున పడేశారు

కుమారులపై తండ్రి ఫిర్యాదు



ముగ్గురు కుమారులు సంతానం కాగా పెద్ద కుమారుడు అమెరికాలో స్థిరపడ్డాడని చిన్న కుమారుడు గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకోగా 2వ కుమారుడు మద్రాసులో కెనరా (సిండికేట్) బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తున్నాడని, 60 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ముగ్గురు కుమారులకు సమంగా పంచి 2.48 సెంట్ల భూమి, ఇళ్ళు తన తదనంతరం రెండో కుమారుడి కుమార్తెకు చెందేలా వీలునామా రాయగా నకిలీ పత్రాలు సష్టించి నా హక్కులకు భంగం కలిగిస్తూ ఇంటి నుండి బయటకు గెంటేశారని విశ్రాంత జిజిహెచ్ ఎక్సరే విభాగం ఉద్యోగి ముప్పాళ్ల మండలం కుందురువారిపాలెం గ్రామానికి చెందిన బొక్కిసం రామనాధం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

రూ 1.40 కోట్ల మిర్చి వ్యాపారి మోసంపై రైతుల ఫిర్యాదు



గుంటూరు రూరల్ ఏటుకూరు గ్రామంలో ఒకే కుటుంబానికి తన్నీరు మార్కండేయులు, తన్నీరు పూర్ణయ్య, లక్ష్మీశెట్టి రవికుమార్, శ్రీరాం అభిరామ్ లు అమరావతి మండలం మునుగోడు, అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామాలకు చెందిన 25 మందికి పైగా రైతుల వద్ద ఆయా గ్రామాలకు చెందిన మిర్చి కమిషన్ ఏజెంట్లు, రైతులు నల్లమోతు సుబ్బయ్య, అంబటి నరసింహారావు, సిహెచ్ శరత్ బాబు, టి.నారాయణరెడ్డిల ద్వారా రూ 2 కోట్లకు పైగా మిర్చి కొనుగోలు చేసి రూ 60 లక్షల వరకు చెల్లించి రూ 1.40 కోట్లు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని పోలీసు ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితులలో చిన్న సన్నకారు రైతులతో పాటు కౌలు రైతులు ఉన్నారని అప్పులు చేసి పంట పండించామని న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తంచేశారు.

వైద్యవిద్యార్థిని హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి



సత్తెనపల్లి ఆర్డీఓ వి.మురళీ కృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కలకత్తా ఆర్‌జికార్ హాస్పిటల్లో మెడిసిన్ పిజి విద్యార్థిని మౌమితాదేబ్‌నాథ్‌పై హత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి డిమాండ్ చేశారు. కలకత్తాలో హత్యాచార ఘటనను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం పల్నాడు జిల్లా శాఖ, సత్తెనపల్లి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ వీధులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా యూనిట్ అధ్యక్షురాలు సిహెచ్.బసవకుమారి మాట్లాడుతూ రాత్రి వేళల్లో మహిళలకు డ్యూటీలు వేయరాదని, పనిగంటలు నియంత్రించాలని, మహిళా ఉద్యోగులు ఉన్నచోట వారికి వైయిటింగ్ రూమ్స్, టాయిలెట్స్, కరెంటు లైటింగ్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నైట్ డ్యూటీ చేసే రాత్రి వేళల్లో 12 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు మహిళా పోలీసుల విసిటింగ్ తప్పనిసరిగా ఉండాలని కోరారు. ఉన్నతాధికారులు ప్రభుత్వ హాస్పిటల్స్‌ను, కార్యాలయాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎంపిడిఓ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ మురళీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఇటువంటి చర్యలు జరగకుండా ఉండాలంటే మహిళలకు రక్షణ కల్పించాలని, పనిచేసే మహిళా ఉద్యోగులకు రాత్రి వేళల్లో డ్యూటీ వేయకూడదని, 36 గంటలపాటు డ్యూటీ వేయటం దుర్మార్గమని సమావేశం తీర్మానించింది. రిలీవర్ రాలేదని నెపంతో 36 గంటల పాటు చేయించడం అన్యాయమన్నారు. నేరానికి పాల్పడిన ఎంతటి వారైన సరే కఠినంగా శిక్షించాలని, ప్రజల్లో భయాందోళన తగ్గించాలని పల్నాడు అధ్యక్షులు స్వర్ణ చినరామిరెడ్డి కోరారు. కార్యక్రమంలో హెల్త్ డిపార్డుమెంట్ మహిళాఉద్యోగులు, నరసరావుపేట తాలూకా అధ్యక్షులు ఫ్లోరెన్స్, లక్ష్మీజ్యోతి, చలమారెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ ఆనంద్ కుమార్ కోశాధికారి పీటర్ డామియన్ పాల్గొన్నారు.

వాహనాల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ వెహికిల్ షెడ్‌లో వాహనాల నిర్వహణ పక్కాగా ఉండాలని, మరమ్మతులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ కెవిపి కాలనీలోని వెహికిల్ షెడ్‌ని ఆకస్మిక తనిఖీ చేసి, షెడ్‌లోని వాహనాలు, ప్రస్తుతం రన్నింగ్‌లో ఉన్నవి, మరమ్మతుకు గురైనవి, కార్మికులు హాజరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య నిర్వహణలో చెత్త తరలింపు వాహనాలు సకాలంలో అందుబాటులో లేకుంటే పారిశుధ్యం సక్రమంగా ఉండదన్నారు. వెహికిల్‌షెడ్ నుండి ఆయా వాహనాలు


వాహనాలు పరిశీలిస్తున్న కమిషనర్

సకాలంలో అందుబాటులో ఉండేలా షెడ్ అధికారులు భాధ్యత తీసుకోవాలన్నారు. కొన్ని వాహనాలు నెలల తరబడి మరమ్మతులు పూర్తి కాకుండా షెడ్, మెకానిక్ షెడ్ లో ఉండడంపై అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసి, రోజుల తరబడి మరమ్మతులపై కథలు చెప్పవద్దని, 2 రోజుల్లో పూర్తి కావాల్సిందేనని అన్నారు. అలాగే నూతన వాహనాల మరమ్మతులపై ఆయా కంపెనీల నుండి వారంటి మేరకు చేయించాలన్నారు. ఈ-ఆటోల మరమత్తులు, నిర్వహణపై స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ అధికారులతో చర్చించాలన్నారు. షెడ్‌లో డ్రైవర్లు, పర్యవేక్షణ అధికారులు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రజారోగ్య నిర్వహణలో వ్యర్థాల తరలింపు ఎంతో ప్రధానమైన అంశమని, అత్యవసరం అయితే తప్ప ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈ సతీష్, ఏఈ రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నం పాల్గొన్నారు.

దోమల నివారణకు గంబూషియ చేపలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి వీవర్స్ కాలనీలోని శిథిలమై వాడుకలో లేని పాడుపడి దోమలకు నిలయంగా ఉన్న బావిలో స్థానిక గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో సోమవారం బావిలో దోమలు నివారణకు గంబూసియా చేపల వదిలారు. నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష బావిలోకి చేపలు వదిలారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ గత 45 రోజుల నుంచి మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారణమైన దోమలను నియంత్రించేందుకు హెల్త్ సెంటర్ పరిధిలో ఏఎన్ఎంలు, ఆశాలు గుర్తించిన చెరువులు, బావులలో గంబూసియా చేపలను వదులుతున్నామన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడుతూ నీరు నిలువ ఉన్న చెరువులు, బావులలో గంబూసియా చేపలను వదలడం వల్ల నీటిలో దోమలు విడుదల చేసిన లార్వా ఆక్సిజన్ పీల్చుకోవడానికి నీటి పైకి వస్తుందని అప్పుడు గంబూసియా చేప లార్వాను ఆహారంగా తీసుకుంటుందన్నారు. దీంతో దోమల వృద్ధి చెందకుండా తగ్గించవచ్చన్నారు. ప్రజలు దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. మలేరియా, డెంగీ వ్యాధులపై అవగాహన పెంచు కొని దోమల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాలు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గంబూషియ చేపలు బావి నీళ్లలో వదులుతున్న అధికారులు


పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా ఏరువాక అధికారి డాక్టర్ నగేష్

ఎండ తీవ్రతతో వరికి తెగుళ్లు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :వాతావరణంలో మార్పులు కారణంగా ఎండ తీవ్రతకు వరి పొలాలు ఎర్రబడు తున్నాయని గుంటూరు జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ అన్నారు. తెనాలి మండలపరిధి కొలకలూరులో వరి పొలాలను వ్యవసాయ అధికారులతో పరిశీలించారు. సోమసుందరపాలెం ప్రాంతంలోని చౌడు భూముల్లో వరి సాగుకు తెగులు వస్తున్నట్లు గమనించా మన్నారు. ఎండ తీవ్రతకు నీరు ఆవిరైపోయి నేలలోని లవణాలు పైపొరలలో చేరటం కారణంగా వరి మొక్కల్లో తేమ కోల్పోయి ఆకులు ఎర్రబడుతున్నాయన్నారు. చౌడు భూముల్లో మాత్రమే తెగులు గమనించామని, ఈ భూముల్లో తప్పని సరిగా నీరు నిల్వ ఉంచాలన్నారు. ఆకులు తెల్లబడ నట్లయితే లీటరు నీటిలో 20 గ్రాముల అన్నభేది, 20 గ్రాములు నిమ్మ ఉప్పును కలుపుకొని పంటపొలాల్లో పిచికారి చెయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగం తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లకు నగర కమిషనర్ రూ.25 వేలు విరాళం

ప్రజాశక్తి-గుంటూరు



పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. అందులో భాగంగా తన జీతం నుండి రూ.25వేలు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం విరాళం ఇచ్చే ప్రతి రూపాయి ఎంతో మంది పేదవారి ఆకలి తీర్చేందుకు ఉపయోగపడు తుందన్నారు. కావున నగరపాలక సంస్థలో పని చేసే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సంవత్సరంలో ఒకరోజు వేతనాన్ని అన్న క్యాంటీన్లకు విరాళం రూపంలో స్వచ్ఛందంగా అందించాలని కోరారు. అలాగే నగరపాలక సంస్థ ఉద్యోగుల ద్వారా అందే విరాళాలను చెక్ రూపంలో ప్రభుత్వం నిర్దేశిత బ్యాంక్ అకౌంట్‌కి జమ చేస్తామని, దాతల వివరాలను ప్రభుత్వానికి లేఖ ద్వారా పంపుతామని తెలిపారు. పేదలకు అన్నదానం చేయాలి అనుకునే వారు ప్రభుత్వం ద్వారా ప్రారంభించిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అకౌంట్ 37818165097, IFSC:SBIN 0020541, చంద్రమౌళి నగర్ బ్రాంచ్‌కు ఆన్‌లైన్ ద్వారా కూడా విరాళాలు అందించవచ్చని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు, ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

వినియోగదారుల సమస్యలపై

రేపు తెనాలిలో విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెస్సల్ ఫోరం (సిజిఆర్ఎఫ్) విజయవాడ ఆధ్వర్యంలో జరగనున్న విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సును వినియోగదారులు సద్విని యోగపరచుకోవాలని ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవి సోమవారం ప్రకటన విడుదలచేశారు. ఆగస్ట్ 21న నిర్వహించనున్న అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా సిజిఆర్ఎఫ్ చైర్మన్ జస్టిస్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ పాల్గొంటారన్నారు. స్థానిక చెంచుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే సదస్సు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో ఫోరం సభ్యులు, గుంటూరు కార్యాలయ సూపరింటెండెంట్ ఇంజనీర్ అధికారులతో పాటు డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొంటారని తెలియజేశారు. విద్యుత్ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లుల్లో తలెత్తిన సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన మరేఇతర సమస్యలపైన అధికారులతో నేరుగా మాట్లాడొచ్చన్నారు. సమస్యలపై తమ సర్వీస్ కనెక్షన్ నంబరు, పూర్తి చిరునామా, సెల్ నంబరుతో అర్జీ పూరించి తమ ఫిర్యాదులను రాత పూర్వకంగా కార్యాలయంలో అందజేయాలన్నారు. సమస్యల పరిష్కారానికై నిర్వహించే సదస్సులో విని యోగదారుల తమ సమస్యలను పరిష్కరించుకోగలరని చిరంజీవి ప్రకటనలో తెలిపారు.

షైన్ అనాథ శరణాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

జ్ఞాపకాలను భావిత రాలకు అందించేది చాయా చిత్రాలేనని గుంటూరు జిల్లా మంగళగిరి ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రెడ్డి శివ నాగిరెడ్డి చెప్పారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళగిరి కార్పొరేషన్ పరిధిలోని చిన్న కాకాని షైన్ అనాథ శరణాలయంలో ఆసోసియేషన్ ఆధ్వర్యంలో 80 మంది అనాథ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నందం వీరాంజనేయులు (బుజ్జి), గోలి వెంకట శివ కుమార్ మరియు గౌరవ సలహాదారులు పడాల అమర్నాథ్ సీనియర్ ఫోటోగ్రాఫర్ జంజనం వీర్లు,అధ్యక్షులు మర్రెడ్డి శివ నాగిరెడ్డి ఉపాధ్యక్షులు పడాల అనిల్ కుమార్ కార్యదర్శి కొండాఅభిరామ్ కృష్ణారెడ్డి సహాయ కార్యదర్శి కన్య కుమార్ (కెకె) కోశాధికారి పల్లి ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

హకీం జానికి యువకళావాహిని పురస్కారం

ప్రజాశక్తి-తెనాలి

ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని ప్రతిష్టాత్మకమైన యువ కళావాహిని పురస్కారానికి ఎంపికయ్యారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాల్లో భాగంగా యువకళావాహిని రచయితల విభాగంలో అమరావతి తెలుగు వెలుగులు పురస్కారానికి తనను ఎంపిక చేసినట్లు సంస్థ అద్యక్షులు లంక లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి జి. మల్లిఖార్జునరావు నుంచి సోమవారం సమాచారం అందుకున్నట్లు హకీంజాని తెలిపారు. ఈనెల 23న సాయంత్రం గుంటూరు బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో అన్నమయ్య కళావేదికపై జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని ఎపి హైకోర్టు న్యాయమూర్తి బి.కృష్ణమోహన్, గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారథి చేతుల మీదుగా అందుకోనున్నట్లు వెల్లడించారు. గత 28 ఏళ్ళుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సాహితీ ప్రపంచంలో 72 పుస్తకాలు, 1500 పైచిలుకు వ్యాసాలు, 285 బాలల కథలను హకీంజాని రచించారు.

నీటి నమూనాలు సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

కాలానుగుణ వ్యాధుల నియంత్రణలో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి లోని 65 సచివాలయముల నందలి అన్ని మంచినీటి సరఫరా కుళాయిలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి రోజు సుమారు 700 నుండి 750 నీటి నమూనాలను సేకరించుట జరిగిందని ఎంటిఎంసి కమిషనర్ ఆలిం భాష మంగళవారం తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 136 ప్రైవేట్ ఆర్వో ప్లాంట్ ల నుండి నీటి నమూనాలను సేకరించి అధీకత ల్యాబ్ లకు తదుపరి పరిక్షల నిమిత్తం పంపడం జరిగిందని తెలిపారు. నగర ప్రజలు తమ తమ వార్డుల పరిధి లో నీటి కలుషితము, నీరు రంగు మారుట వంటి విషయాలు గుర్తించిన యెడల ప్రజారోగ్య శ్రేయస్సు దష్ట్యా నగర పాలక సంస్థ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబర్: 08645-295192 నెంబరుకు మరియు వాట్సాప్ నందు 7093912653, సంబందిత సమస్య వివరములు డోర్ నెంబర్ తో సహా తెలుపినచో సత్వరమే పరిష్కరించుటకు చర్యలు చేపడతామని తెలిపారు.

వికలాంగుల ఆర్థిక పురోగతికి రుణం

ప్రజాశక్తి-గుంటూరు : తెనాలి మండలం, ఐతానగర్ ఒకటవ వార్డులో నివాసం వుంటున్న దివ్యాంగుడైన ముద్రకోలా మల్లిఖార్జుననాయుడు స్వామి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకునేందుకు రూ.50వేలు అందించారు. సోమవారం సదరు చెక్కును కలెక్టరేట్‌లో మల్లిఖార్జున నాయుడు స్వామి, వారి కుటుంబ సభ్యులకు అందించారు. మల్లిఖార్జున నాయుడుస్వామి, అతని భార్య ఇద్దరూ దివ్యాంగులు. వారికి ఎలాంటి జీవనాధారం లేదని, తనకు ఆర్థిక సహాయం అందించాలని గతనెల 19న తేది దరఖాస్తు చేసుకున్నారు. వీరిరువురికీ వికలాంగ పెన్షన్ అందుతున్నది. వీరి స్థితిగతులను పరిగణలోకి తీసుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు స్టీల్ సామానుల కొట్టు పెట్టుకోవడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా అర్హత మేరకు రూ.50 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ పెద్ది రోజా తదితరులు పాల్గొన్నారు.


చెక్కును దివ్యాంగులకు అందిస్తున్న కలెక్టర్

టిజెపిఎస్‌లో సంస్కృత దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక టిజెపియస్ కళాశాలలో సంస్కృత భారతీ, కళాశాల సంస్కృత విభాగం సంయుక్తంగా సంస్కృత దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాకి కళాశాల ప్రిన్సిపాల్ ఏ.బి.పి.మనోహర్ అధ్యక్షత వహించారు. కళాశాల కార్యదర్శి కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థి



ఈదశలోనే ఎన్ని భాషలైనా నేర్చుకునే సామర్థ్యం ఉంటుందని, ఆ దిశగా మిగిలిన భాషలతో పాటు సం స్కృతాన్ని నేర్చుకోవాలని సూచించారు. ముఖ్య వక్తగా ప్రసిద్ధ సంస్కృతం, జ్యోతిష్య పండితులు ధూళిపాళ్ళ భాస్కర శర్మ పాల్గొని సంస్కృతం ఇతర భాషలకు ఉన్న సంబంధాన్ని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.భానుమురళీధర్, సంస్కృతవిభాగాధిపతి డాక్టర్ పి. దేవేంద్రగుప్త , డాక్టర్ ఏ.అంజనీకుమార్, ఆర్.స్వామి, డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో పారిశుధ్యం మెరుగుపడాలి

నగర కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు :ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్యం అధిక ప్రాధాన్యత అంశమని, శానిటేషన్ విధుల్లో ఉన్న అధికారులు, కార్మికులు సమన్వయంతో కషి చేస్తూ 15 రోజుల్లో మెరుగైన పారిశుధ్యాన్ని నగరానికి అందించాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో ప్రజారోగ్య విభాగానికి సంబందించి శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులతో నగరంలో పారిశుధ్య నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 5:30 గంటల నుండి నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, పారిశుధ్య విభాగానికి సంబంధించిన మేస్త్రీలు టాస్క్ ఫోర్స్ వంటి ఇతర విధుల్లో ఉండడానికి వీలులేదని, మంగళవారం నుండి వారికి సంబంధించిన వార్డుల్లో విధుల్లో ఉండాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోనని స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డి.వెంకటలక్ష్మి, శానిటరీ సూపర్వైజర్లు రాంబాబు, ఆనందకుమార్, ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.


రాఖీ కట్టిన తెలుగు మహిళలతో మంత్రి నారా లోకేష్

మహిళా సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యం

రాఖీ పౌర్ణమి వేడుకల్లో మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-తాడేపల్లి

మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళల ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌కు హారతి ఇచ్చి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెమ్మలకు మంత్రి నారా లోకేష్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాలా అండగా నిలిచామన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళల స్వయం ఉపాధికి కృషి చేశామన్నారు. అంతకుముందు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, మాజీ మంత్రి పీతల సుజాత, టీడీపీ డ్వాక్రా-అంగన్ వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీతతో పాటు పలువురు మహిళలు మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే మాధవి రాఖీ



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సోదర, సోదరీ మణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో పలు సమస్యలను ఆయనతో ఆమె చర్చించారు.

23న గ్రామ సభలకు సమన్వయంతో కృషి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో ఆగస్టు 23 నుండి జరిగే గ్రామ సభలను విజయవంతం చేయడానికి యంపిడీఓలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మండల, జిల్లా ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ నుండి జేసీ ఏ.భార్గవ్‌తేజ, అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్‌తో కలసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఆయా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సభలు జరుగుతున్న విషయాన్ని టాంటాంలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. సభల్లో గ్రామానికి సంబంధించిన రికార్డులు అందుబాటులో వుంచాలని, ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రదాన మంత్రి అవాస్ యోజన ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటుందని, కావున హాజరు పెంచి, మధ్యాహ్న భోజనం విద్యార్థులందరు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల పంపిణీకి టార్గెట్లు విధించడం జరిగిందని , ఇందుకు అనుగుణంగా జిల్లాలో కౌలు రైతులకు పంట రుణాలతో పాటు ప్రభుత్వం అందించే ఇతర రాయితీల అమలు కోసం సీసీఆర్సీ కార్డులు మంజూరు అయ్యేలా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన పథకం దరఖాస్తులు, డెంగీ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధుల నివారణ, త్రాగునీటి సరఫరా, ఈక్రాప్ బుకింగ్, ఈకెవైసి, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, సీపీఓ శేషశ్రీ పాల్గొన్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 35 అర్జీలు



ప్రజాశక్తి-గుంటూరు :గ్రీవెన్స్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీలను ఆర్జీలను క్షేత్రస్థాయి అధికారులు నేరుగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగర కమిషనర్ పులిశ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ నగర ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అందించే అర్జీలపై విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. సోమవారం 35 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 15, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగంకి సంబందించి 4, ఉపా సెల్ కి సంబందించి 4 ఫిర్యాదులు అందా యని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, వెంకటలక్ష్మి, ఎస్ఈ శ్యాంసుందర్, సిటిప్లానర్ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 140 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించకుంటే సిఎంఓ నుండి తిరిగి వాటిని పరిష్కరించాలని ఫిర్యాదులు అందితే మాత్రం అందుకు సంబంధించిన అధికారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.గంగ రాజు, లక్ష్మీ కుమారి , అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్ డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీఓ పి. శ్రీఖర్, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 140 అర్జీలను స్వీకరించారు.అనంతరం కలెక్టర్ శాఖల వారీగా పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ , డిఇఓ పి.శైలజ, జిల్లా ఉపాధి అధికారి రఘు, పంచాయితీరాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

కొలకలూరు పంచాయతీ నిధులపై విచారణ చేపట్టాలి



తెనాలి మండలం, కొలకలూరు పంచాయతీలో గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న నిధుల అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామ ప్రజలు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. గత సంవత్సరం ఏప్రిల్‌లో పంచాయతీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులు, పంచాయతీ సాధారణ నిధుల దుర్వినియోగంపై విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో అర్జీ ఇచ్చామన్నారు. దీంతో అప్పటి డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.శ్రీనివాసరావు 2022-23 ఆర్థిక సంవత్సరానికి మాత్రమే విచారణ నివేదిక తయారు చేసి రూ.92 లక్షలకుపైగా అవినీతి జరిగినట్టు గుర్తించారన్నారు. ఆ నివేదిక ప్రకారం సర్పంచ్ చొప్పర ప్రీతి చెక్ పవర్‌ను రద్దు చేశారన్నారు. తర్వాత 2023 జులైలో నాలుగు సంవత్సరాల నిధులపై విచారణ చేయాలని కోరగా అగస్టులో డిఎల్‌పిఓ స్వరూపరాణి విచారణ చేశారని, నెల రోజుల్లో నివేదిక ఇస్తామని, ఇంత వరకూ ఇవ్వలేదన్నారు. కావున చొప్పర ప్రీతి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పంచాతీయ ఆదాయ వ్యయాలపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో యం.భాస్కరరావు, ఎం.వి.రాఘవయ్య, కె.శ్రీనివాసరావు తదితరులున్నారు.



ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసగించిన అనిల్‌పై చర్యలు తీసుకోవాలి

ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసిన గుంటూరుకు చెందిన మధిర అనిల్‌కుమార్‌ని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కలెక్టర్, ఎస్పీ గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఒక్కొక్కరి వద్ద నుండి రూ.3 లక్షలు, రూ.4 లక్షలు వసూలు చేశాడన్నారు. ఉద్యోగం ఇప్పించకపోగా తీసుకున్న డబ్బులు నువ్వు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడన్నారు. ధర్మవరంకు చెందిన ఉయ్యాల నాగరాజు వద్ద రూ.4లక్షలు, నిడుబ్రోలుకు చెందిన బి.కుమారి వద్ద రూ.7లక్షలు, సింగరాయ కొండకు చెందిన కరేటి రాజేష్ వద్ద రూ.3 లక్షలు, త్రిపురాంతకానికి చెందిన గుర్రం బాల వెంకటరావు నుండి రూ.3 లక్షలు తీసుకున్నాడని వాపోయారు. కావున అనిల్‌కుమార్‌ను అరెస్ట్ చేసి, తమకు న్యాయం చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో బాధితులతోపాటు బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు టి. నరసింహారావు, బహుజన పొలిటికల్ సెంటర్ కోఆర్డినేటర్ సాదు మాల్యాద్రి తదితరులున్నారు.

సదరం సర్టిఫికెట్ జారీ చేయాలి



వ్ ు ట ్ ్ట క ్ తో వికలాంగుడినైన నాకు సదరం వెరిఫికేషన్‌లో నేను సదరం సర్టిఫికెట్‌కు అర్హుడను కాను అని తప్పుడు ధృవపత్రాలు జారీ చేశారని, తమకు న్యాయం చేయాలని గుంటూరుకు చెందిన షేక్. మొహమ్మద్ రసూలు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చాడు. సదరం సర్టిఫికెట్ కోసం స్లాట్ బుక్ చేసుకోగా 2022లో మొదటి సారి రేపల్లె హాస్పిటల్‌లో, మరోసారి బుక్ చేసుకుంటే తుళ్లూరు హాస్పి టల్‌లో పరీక్షలకు హాజర య్యాయన్నాడు. నాకు పుట్టుకతోనే వైకల్యం వచ్చిందన్నారు. వైద్యులు సర్టిఫికెట్‌కు అర్హుడిని కానని ధృవపత్రం ఇస్తున్నారని, దీంతో తాను పెన్షన్ రావట్లేదన్నారు.ఇప్పుడు మళ్లీ బుక్ చేసుకోవటానికి ఆన్‌లైన్‌లో తనకు అవకాశం లేదని చూపిస్తుం దన్నారు. కావున నాకు న్యాయం చేయాలని రసూల్ కోరాడు.

జిజిహెచ్‌లో రోగుల రక్షణకు చర్యలు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిని పక్కా ప్రణాళికతో రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్ అన్నారు. ఆసుపత్రి సుశృత హాలులో సోమ వారం ఆసుపత్రిలో తీసుకోవాల్సిన పటిష్ట బందోబస్తూ పై సమీక్ష సమావేశం జరిగింది. జెసి భార్గవ్ తేజ్ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రహరీ గోడకు ఆనుకుని వ్యాపారాలు చేస్తున్న వారి గురించి నగరపాలక సంస్థ కమిషనర్ తో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగు తుందన్నారు. పోలీసు, నగర పాలక సంస్థ అధికారులతో చర్చించి ప్రణాళిక ప్రకారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి నిర్ణయాలు తీసు కుంటామని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళతామని ఆయన అన్నారు. జిల్లా ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలాన్ని చీకటి ప్రాంతాల్లో జరుగుతున్నాయని అన్నారు. నగర పరిధిలో అనేక చోట్ల విద్యుత్ సౌకర్యాన్ని, సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల చీకటి వ్యాపారాన్ని అడ్డుకోవచన్నారు. ఇలాంటి ప్రాంతాల్లో పోలీసులతో మాఫ్టీలో వచ్చి పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన అన్నారు. ఎవరైనా అను మానితులుగా కనపడితే అదుపులో తీసుకుని విచారిస్తున్నామని ఆయన చెప్పారు. సదరం సర్టిఫికెట్ జారీ చేసే సమయంలో వైద్యులకు రక్షణ కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆసుపత్రి లో ప్రధాన విభాగల వద్ద పోలీసు రక్షణ కల్పి స్తామని ఆయన అన్నారు. పోలీసు శాఖతో పాటు అన్నీ శాఖలు సమన్వయముతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన అబి ప్రాయపడ్డారు. త్వరలో మెడికల్ శాఖ తో సమ న్వయము చేసుకుని పటిష్టమైన చర్యలు తీసు కుంటామని ఆయన అన్నారు. సూపరిం టెండెం ట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసు పత్రిలో పటిష్టమైన రక్షణ వ్యవస్థ ఏర్పాటు. చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రాత్రిళ్ళు సమయంలో అసాంఘిక శక్తులు ఆసుపత్రిలో చొరబడుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి వారిపై మరింతగా నిఘా పెంచా లన్నారు. సమావేశం లో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్ పోవార్ జగన్నాద్, ఆర్ డి ఓ శ్రీకర్, మెడి కల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి టి కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.